తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
29 నవంబర్ 2025
పేజీలు : 08



# పొద్దంతా గజగజ






- ఆదిలాబాద్ జిల్లాను వణికిస్తున్న చలి పులి
- జిల్లా ఆడవులపై కురుస్తున్న మంచు
- చెరువులను తలపిస్తున్న మంచు పొరలు
- చలి ధాటికి పల్లె ప్రజలు వి విల
- 9 డిగ్రీలకు చేరిన కనిష్ఠ ఉష్ణోగ్రతలు..

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి చలి పులి పంజా విసురుతుంది. ఎంతగా అంటే ఉదయం నిద్ర లేచిన సమయం నుంచి తిరిగి రాత్రి పడుకునే సమయం వరకు ప్రజలు చలి ధాటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొన్నటి వరకు అంతంత మాత్రంగానే ఉన్న చలి గురువారం నుంచి అమాంతం పెరిగిపోయింది. కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతూ వస్తుండడంతో జిల్లా ప్రజలు చలికి రోజంతా గజగజ వనికిపోతున్నారు. చలి నుంచి రక్షణ పొందేందుకు ఉదయం, రాత్రివేళల్లో చలిమంటలు వేసుకుంటున్నారు. జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో పల్లెల్లో నివసించే గ్రామ ప్రజలు చలికి అతలా కుతలం అవుతున్నారు. రాత్రిళ్ళు, తెల్లవారు జాము, పగటి పూట సైతం అడవులపై పొగ మంచు కురుస్తూ కుప్పలు కుప్పలుగా చిన్న పాటిచెరువు కుంటలను తలపిస్తున్నాయి. చలి భయం కారణంగా వయో వృద్ధులు, చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. జిల్లాలో చలి ప్రభావం ఇప్పుడిప్పుడే తన ప్రభావం చూపిస్తుందడంతో మిగిలిన మూడు నెలలు చలి ఇంకెంత ఉంటుందోనని ప్రజలు భయపడి పోతున్నారు. ముఖ్యంగా పల్లె ప్రాంతాల్లో నివసించే ప్రజలు చలికి గజగజ వనికి పోతున్నారు. పచ్చని అడవుల్లో చెట్లపై తెల్లటి మంచు దుప్పట్లు కమ్ముకుని రోజంతా అలాగే ఉంటుండడంతో కొండా కోనల్లో కొత్త ప్రకృతి శోభ సంతరించుకుంది. ఉదయం పది గంటలైనప్పటికిని చలి తగ్గక ఇంకా తమ ప్రతాపం చూపిస్తుంది. చలి నుంచి వేడిని పొందేందుకు ప్రజలు ఎండ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. చలి నుంచి తమను తాము రక్షించు కోవడానికి కోసం స్వెట్టర్లను ధరిస్తున్నారు. కొందరు గంటల తరబడి ఎండలోనే ఉంటూ చలి భారీ నుంచి రక్షణ పొందుతున్నారు.

# సర్పంచ్ సాబ్... సర్పంచ్ సాబ్...



**బెల్లంపల్లి, నవంబర్ 28, (జనంసాక్షి) :** సర్పంచ్ సాబ్... సర్పంచ్ సాబ్... పల్లెల్లో ఎక్కడ చూసిన ఇదే పిలుపు వినిపిస్తుంది. ఇంకా నామినేషన్ల ప్రక్రియ మొదలు కాకముందే ఎన్నికల కాకా మొదలయింది. రంగంలో దూకుదాం అనుకున్న వాళ్ళను ఓటర్లే గాలం వేస్తున్నారు. ఆశావాహులు ఓటర్లను ఆకట్టుకోవడం ఒక లెక్క, కాని ఇక్కడ ఓటర్లే ఆశావాహులను ఆకట్టుకునేలా చేస్తున్నారు. సర్పంచ్ గా నువ్వు నిలబడు, నీ వెనుక మేమున్నాం. మా ఇంట్ల ఓట్లు, మాకులం ఓట్లు సాలు నువ్వు గెలువడానికి అని ఓటర్లే ఆశావాహులను బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ముందైతే నామినేషన్ వేయండి, నీకెందుకు మేమున్నాం కదా అంతా చూసు కుంటాం నీకేం బాధలేదు. అంటూ ఆశావా హు లను మున గ చెట్టు ఎక్కి స్తున్నారు. ఇంకా కొందరైతే రహస్యంగా ఆశావాహ అభ్యర్థి వద్దకు వెళ్లి, నేను ఎటు వైపు తిరిగినా ఫికర్ కాకు, నా మొత్తం సపోర్ట్ నీకే ఉంటది. అని మరో విధంగా భరోసా ఇస్తూ ఆశావాహ అభ్యర్థిని ఆగమాగం చేస్తున్నారు. మందు, విందులకైతే ఇక చెప్పే అవసరం లేకుండా పోయింది. నామినేషన్ల ప్రక్రియ మొదలు కాకముందే ఆశావాహ అభ్యర్థులకు లక్షల్లో ఖర్చు అయిందంటే సర్పంచ్ ఎన్నికల తీరు ఎలా ఉండబోతుందో ఉహిస్తేనే అర్థం అవుతుంది. పంచాయతీ ఎన్నికలు వెరీ కాస్ట్లీ అయిపోయాయి.




# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- ఎన్నికల నామినేషన్ కేంద్రాల పరిశీలన

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం, గాంధీనగర్ గ్రామపంచాయితీల్లో ఏర్పాటు చేసిన జీపీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను శుక్రవారం జిల్లా ఎస్పీ పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను శుక్రవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతి, భద్రతలపై పర్యవేక్షణ చేయడంలో భాగంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీసు సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ పడేదిలేదని చెప్పారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, నామినేషన్ ప్రక్రియ మిగతా 2లో..

# దిక్కున్న చోట చెప్పుకోండి

- ఎవరేం చేయలేరు!
- నెక్కొండ లేబర్‌కార్డుల పేరుతో అడ్డగోలు దోపిడీ

**నెక్కొండ, నవంబర్ 28 :జనం సాక్షి):** నెక్కొండ మండలం కేంద్రంలోని అమీన్ పేట లో లేబర్ కార్డుల పేరుతో లబ్దిదారుల నుంచి అడ్డగోలుగా దండుకుంటున్న అయ్యా కొడుకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది, లేబర్ కార్డుల పేరుతో అక్రమ వసూళ్లు చేస్తూ లబ్ధిదారులకు కార్మిక శాఖ నుంచి మంజూరి ఐయిన మొత్తం నుంచి లక్షల్లో దండుకుంటున్న ఈ బ్రోకర్ అయ్యా, కొడుకులు చేసేది ఎదో పుణ్యకార్యం ఐయినట్లు వార్తలు రాస్తే అంతు చూస్తాం అంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు సమాచారం, ఈ అయ్యా ,కొడుకుల చేతిలో మోసపోయి లక్షల రూపాయలు కోల్పోయిన భాదితులు ఉన్న విషయం చెపితే మీడియాకు ఎందుకు చెపుతున్నారు, తమని ఎవరు ఎం చేయలేరు అంటూ బండ బూతులు తిడుతూ, బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తుంది,

### ఇదీ వసూళ్ల వరుస?

నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామంలో అయ్యా, కొడుకుల అక్రమాలకు అంతు లేకుండా పోతోంది%ూ% లేబర్ కార్డుల పేరుతో లక్షల్లో దండుకుంటు మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తు న్నాయి. అమీన్ పెట్ గ్రామానికి చెందిన పోలినేని వెంకట్రావు కూతురు పద్మ చనిపోతే లేబర్ కార్డు పేరుతో తండ్రి, కొడుకులు గరికపాటి రాంగోపాల్, తనయుడు గరికపాటి ప్రకాష్ లు లబ్దిదారుడికి మంజూరైన ఆరు లక్షల ముప్పై వేలల్లో లక్ష 80 వేలు అక్రమంగా తీసుకున్నట్లు తెలిసింది. అలాగే లింగగిరి గ్రామానికి చెందిన పులి వెంకటేశ్వర్లు కూతురు గర్భిణీ స్త్రీ స్కీమ్ కింద దరఖాస్తు చేసుకోగా 30 వేల రూపాయలు మంజూరు అయితే 15 వేల రూపాయలు కమిషన్ తీసుకున్నట్లు సమాచారం. ఈ గ్రామంలో అయ్యా,కొడుకులకు లేబర్ కార్డు పేరుతో, గర్భిణీ స్త్రీలు మరియు అకాల మరణాలు వీళ్ళకి టార్గెట్గా మారి వారి వద్దనుంచి అడ్డగోలుగా కమిషన్లు వసూళ్లు చేస్తున్నట్లు తెలిసింది. పరికిరాల గ్రామానికి చెందిన మూల సంజీవ్ అకాల మరణం చెందితే లేబర్ కార్డు పేరుతో లక్ష ఇరవై వేల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు తెలిసింది.

### చలనం లేని లేబర్ అధికారులు..




నెక్కొండ మండలం అమిన్ పేట గ్రామంలో అయ్యా,కొడుకులు అడ్డగోలుగా పైరవీల పేరుతో అక్రమ వసూళ్లు చేస్తున్న లేబర్ అధికారులు మాత్రం తమకేం తెలియనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తుంది. పైరవీల పేరుతో లేబర్ కార్డుల ఇప్పిస్తాం అంటూ వసూళ్లు చేస్తూ, కార్మిక శాఖ నుంచి డబ్బులు ఇప్పిస్తాం అంటూ చెపుతున్న వీరికి అసలు లేబర్ కార్యాలయం నుంచి సహకరిస్తున్న అధికారులు ఎవరు?అని కొందరు ప్రశ్నిస్తున్నారు.. జిల్లా లేబర్ కార్యాలయం లోని కొందరు అధికారుల సహకారం తోనే ఈ అయ్యా,కొడుకులు అక్రమ వసూళ్ల తో రెచ్చి పోతున్నట్లు తెలుస్తుంది.. అలాగే వసూళ్లు చేస్తాం తమను ఎవరు ఏం చేయలేరు అని వీరిద్దరూ మిగతా 2లో..

# ఎన్నికలు కోడ్ ఉల్లంగించి ధర్నాలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

- డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు..
- ఆదివాసీ మహిళల పైన హత్యా యత్నానికి పాల్పడ్డ గిరిజనేతరుల పైన కేసులు పెట్టాలి..
- ఆదివాసీల పై దాడులకు పాల్పడుతూ ఉంటే మౌనం వహిస్తున్న అధికారులు..
- చట్ట బద్ధమైన హక్కును కాలరాస్తే ఉపేక్షించేది లేదు..
- గిరిజనేతరుల కబ్జా లో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి...



నూగూర్ వెంకటాపురం నవంబర్ 28(జనం సాక్షి): షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీల పై గిరిజనేతరుల దాడులు రోజు రోజు కి పెచ్చు మీరుతున్నాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. అబ్బాయి గూడెం ఇసుక క్వారీ పెసా చట్ట నిబంధనలకు లోబడి జరుగుతూ ఉంటే స్థానిక గిరిజనేతరులు ఉద్దేశపూర్వకంగా పనులకు అడ్డుపడుతూ అడిగిన ఆదివాసీ మహిళల పైన గత వారం రోజులుగా విచక్షణ రహితంగా దాడులు చేస్తూ ఉంటే వారి పై చర్యలు కరువయ్యాయని మండిపడ్డారు. శుక్రవారం ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాడికి గురైన ఆదివాసీ మహిళలు కొర్స జ్యోతి, మునికాంత, ముర్రం వెనకటరమణ, సున్నం కుమారి, నాగమణి లను పరామర్శించారు. అనంతరం ఆదివాసీ నాయకులు కొర్స నర్సింహా మూర్తి, పూనెం రాంచందర్, ఉయిక శంకర్, పర్శిక సతీష్, సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ పెసా చట్టం ప్రకారం 1/3 మెజారిటీ తో గ్రామసభ ఆమోదం పొంది స్వయం ఉపాధి పొందు తూ ఉంటే అర్హత లేని గిరిజనేతరులు భౌతిక దాడులకు పాల్పడడం అన్యాయం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్ధంగా హక్కులు పంచబడ్డాయి అన్నారు. ఎవరి హక్కులు వారు అనుభవించడం న్యాయం అన్నారు.ముని కాంత అనే ఆదివాసీ మహిళను బండరాయి తో కొట్టి చంపుతా అని వెంటాడడం పైన ఆదివాసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. అన్ని రాజకీయ పార్టీలు గిరిజన చట్టాలను లెక్క చేయకుండా గిరిజనేతరుల పక్షాన ఉండి ఆదివాసీ మహిళల పైన దాడులు చేపిస్తున్నారని అన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు గిరిజనేతరులను రెచ్చగొట్టి క్వారీ నిర్వహణ పనులను జరుగకుండా అడ్డుపడాలని, అడ్డువస్తే దాడులు చేయాలనీ ప్రేరేపిస్తూ కుట్ర చేస్తున్నట్టు తెలిపారు. అబ్బాయిగూడెం క్వారీని నడవకుండా ఆపితే ఊరుకునేది లేదని ఆదివాసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. క్వారికి, సొసైటీ మహిళలకు పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు దాడులకు గురైన ఆదివాసీ మహిళలకు ఆదివాసీ చట్టాలకు అండగా ఉండాలని అన్నారు. ఎన్నికల కోడ్ ని ఉల్లంఘించి ధర్నాలు చేసిన వారి పై కేసులు పెట్టాలని డిమాండ్ చేసారు. ఇదే అంశం పై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ని కలుస్తామని ఆదివాసీ సంఘాలు వెల్లడించాయి. ఆదివాసీ మహిళల పైన దాడులు చేసి, చట్ట బద్దంగా ఆదివాసీలకు దక్కాల్సిన హక్కులకు ఆటంకం కలిగించిన వారి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలనీ జిల్లా ఎస్పీ ని కోరినారు. నల్లకుంట పల్లి, ముర్రవానిగూడెం రెవిన్యూ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన గిరిజనేతరుల పైన క్రిమినల్ కేసులు పెట్టి, ఆ భూములను వెనక్కి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరినారు...అనంతరం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు లకు ఘటన పై ఫిర్యాదు చేసారు. నాయకులు తాటి లక్ష్మణ్, ముర్రం రాజేష్ ముర్రవానిగూడెం ఆదివాసీలు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు భరోసా కల్పించే వాతావరణం సృష్టించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను భంగపరిచే ప్రయత్నం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి ఘటనలు ఎక్కడైనా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను సూచించారు.

**ఎస్ఆర్ డీజీ స్కూల్ లో స్టూడెంట్స్ కు అవగాహన**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఎస్ఆర్ డీజీ స్కూల్ లో స్టూడెంట్స్ కు అవగాహన సదస్సు నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాలమేరకు షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ భరోసా వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని, ముఖ్యంగా విద్యార్థినిలు సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విద్యార్థినిలు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల, విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం కి సమాచారం అందించాలని సూచించారు. ఏదైనా సమస్య వస్తే షీ టీం మొబైల్ నెంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చునని, ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్, సిబ్బంది, భరోసా సభ్యులు పాల్గొన్నారు.

# దిక్కున్న చోట చెప్పుకోండి

ధీమా వ్యక్తం చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది..మరి ఇకనైనా ఈ అయ్యా, కొడుకులపై లేబర్ అధికారులు చర్యలు తీసుకుంటారా.? లేక మాకెందుకని వదిలేస్తారా..? చూడాలి.

# అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుకు పుల్ల ప్రతాప్ ఎంపిక



చిట్యాల, నవంబర్ 28( జనం సాక్షి ): మండల కేంద్రానికి చెందిన పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డ్ కు ఎంపికైనట్లు కాకతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మను ఒక ప్రకటనలో తెలిపారు. గత 15 సంవత్సరాలుగా పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఆశయాల కొరకు కృషి చేస్తూ , కళారంగాల్లో గాయకుడిగా రచయితగా సమాజంలో జరుగుతున్న అనేక విషయాలపై ప్రత్యేక కృషి చేస్తు విశిష్ట సేవలు అందిస్తున్న పుల్ల ప్రతాప్ సేవలను గుర్తించి కాకతీయ దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారు ఎంపిక చేయడం జరిగిందనీ అన్నారు. ఢిల్లీలో పంచశీల ఆశ్రమంలో జరగబోయే 41 వ జాతీయ అంతర్జాతీయ సదస్సులో డిసెంబర్ 12న జాతీయ అంతర్జాతీయ ప్రముఖులచే ఈ అవార్డును అందిస్తున్నట్లు డాక్టర్ జితేందర్ మను తెలిపారు. పుల్ల ప్రతాప్ మాట్లాడుతూ నేను చేస్తున్న నా సేవలను గుర్తించి అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసినందుకు కాకతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మనుకి కృతజ్ఞతలు తెలుపారు. అలాగే నాకు సహకరించిన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య, దబ్బెట రమేష్ జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్ మండల అధ్యక్షులు అధ్యక్షులు జన్నే యుగేందర్ మాజీ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్ సరిగొమ్ముల రాజేందర్ ,గుర్రపు తిరుపతి కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

# మొదటి దశ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

- మొదటి రోజు నాలుగు సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు.
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి
- నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



ఏటూరునాగారం, నవంబర్ 27(జనంసాక్షి) : గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి దశ ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నిక సందడి మొదలైంది. గ్రామ పంచాయతీ లకు తొలి విడుత పోలింగ్ డిసెంబర్ 11న నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ప్రకటించడంతో గురువారం మొదటి రోజు ఏటూరునాగారం మండలం లో సర్పంచు అభ్యర్థులు నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే నలుగురు అభ్యర్థులు వార్డు మెంబర్లుగా నామినేషన్ దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ కి కాంగ్రెస్ పార్టీ నుండి గుడ్ల శ్రీలత దేవేందర్, ఈర్సవడ్ల ఝాన్సీ రాణి వెంకన్న నామినేషన్లు దాఖలు చేశారని, అలాగే శంకరాజు పల్లి నుండి దేవులపల్లి విజయ్ కుమార్, ముల్లకట్ట గ్రామపంచాయతీ నుండి యానక మహేశ్వరి సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని, శంకరాజు పల్లి నుండి నలుగురు అభ్యర్థులు వార్డు మెంబర్లు గా నామినేషన్ల దాఖలుచేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఏటూరునాగారం మండలంలో మిగతా గ్రామ పంచాయతీల పరిధిలో ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని వారు తెలిపారు.

# అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నామాని సాంబయ్య



పరకాల, నవంబర్ 28 (జనం సాక్షి) : పరకాల మండలం నాగారం ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న నామాని సాంబయ్య రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా నియమితులైనట్లు జిల్లా అధ్యక్షుడు కామగోని రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గంలో వివిధ హోదాల్లో పనిచేసి ఉపాధ్యాయ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న సాంబయ్య నియామకం పట్ల స్నేహితులు, సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రస్థాయికి లింగాపురం విద్యార్థుల ఎంపిక

- విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు...



చెన్నారావుపేట, నవంబర్ 28(జనం సాక్షి): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయిలో లింగాపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సంబరాలలో పాల్గొని జిల్లాస్థాయి ప్రథమ బహుమతి 10వ తరగతి విద్యార్థిని అక్షిత, 9వ తరగతి నుంచి రిషి, 8వ తరగతి నుంచి వర్షిని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గైడ్ టీచర్ గా జి. ఇంద్ర కరుణాకర్ రెడ్డి, మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ కన్యధార అనిల్ కుమార్ చౌదరిలు వ్యవహరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు సర్టిఫికెట్స్, బహుమతులను అందించి అభినందించారు. డిసెంబర్ 12 నుంచి 14 వరకు కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సుధాకర్, గౌరవ అధ్యక్షులు భాస్కర్, నర్సంపేట మండల ఎంఈఓ సారయ్య, ఇతర మండల కన్వీనర్లు, లింగాపురం ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్బాస్ సలీం, గైడ్ టీచర్స్ ఇంద్ర కరుణాకర్ రెడ్డి, అనిల్ కుమార్ లను జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు అభినందించారు.

# బొగ్గుల వాగు ప్రాజెక్టు కాలువ నీరు బంద్ చెయ్యాలి



మల్హర్, నవంబర్28 (జనంసాక్షి) : మండలంలోని బొగ్గుల వాగు ప్రాజెక్ట్ కాలువ ద్వారా భారీ స్థాయిలో నీరు రావడంతో ఇబ్బంది పడుతున్న రైతులు. ఎడ్లపల్లి శివారు ప్రాంత రైతుల పంట పొలాల్లో భారీ స్థాయిలో బొగ్గుల వాగు ప్రాజెక్టు కాలువ నీరు చేరుతుండటంతో రైతులు పొలాలు కోయడం వీలు కావడం లేదు అని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు ఎండి పోయే దశలో నీరు వదలకుండా ఇప్పుడు పంట కోత దశలో నీరు వదలడం ఎంత వరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. వరి కోతల సమయం కావడం వల్ల ఉన్నత అధికారులు స్పందించి కాలువ నీరు బంద్ చేయాలని రైతులు కోరుతున్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి

- **జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్**



**ఏటూరునాగారం, నవంబర్ 28(,జనంసాక్షి) :** జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయి పరీక్ష పోటీలు జడ్పిహెచ్ఎస్ ఏటూరునాగారం పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ చంద్రశేఖర్ సూపరింటెండెంట్ ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు కీలక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలని, శాస్త్రీయ వైఖరులు కలిగి ఉండాలని, హేతుబద్ధంగా ఆలోచన చేయాలని, మూఢనమ్మకాలను వదిలిపెట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సైన్స్ ను జీవితంలో అన్వయించుకోవాలని, ప్రతి ప్రశ్నకి సైన్సు సమాధానం చెబుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ రోజులలో సమాజంలో ఆకస్మిక గుండెపోటు మరణాలు అధికంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు కూడా సిపిఆర్ పరీక్షలు చేయడం తప్పకుండా నేర్చుకోవాలని, ప్రజలకు అత్యవసరమైనప్పుడు సేవలు అందించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు సిపిఆర్ పరీక్ష ఎలా చేయాలో కూడా బొమ్మ ను(మాన్ కున్) ఉపయోగించి నేర్పించారు. చెకుముకి పరీక్షలకు జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 40 పాఠశాలల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు పాల్గొన్నారు. ఈ పరీక్షలలో తెలుగు విభాగం నుంచి జడ్పిహెచ్ఎస్ అలుబాక, ఇంగ్లీష్ విభాగం నుండి జడ్పిహెచ్ఎస్ ఏటూరునాగారం, ప్రైవేట్ స్కూల్స్ విభాగం నుండి మెరిట్ స్కూల్ గోవిందరావుపేట, టీజీ ఎంఎస్ బండారుపల్లి రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు అర్హత సాధించారు. వీరంతా కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు కలకోట్ల నరేష్ రెడ్డి, చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, మహిళా సమత సొసైటీ కన్వీనర్ యమున, పర్యావరణ సబ్ కమిటీ కన్వీనర్ అనిత, హెడ్మాస్టర్ రేవతి, అలుబాక హెడ్మాస్టర్ వెంకటరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పోడెం సమ్మయ్య, కొగిల శ్రీరంగం, రేగా నరేందర్ కుమార్, పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు కిరణ్, ప్రేమ్ కుమార్, రమేష్, నర్సింహారావు, నయిముద్దీన్, వెంకన్న, పాపయ్య, శశిధర్, మౌనిక, వెంకటేష్, శ్రీనివాస్, సుమలత, భాగ్యలక్ష్మి 40 పాఠశాలల నుండి విద్యార్థులను తీసుకుని వచ్చిన గైడ్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్‌లో లక్ష్మీదేవర- కృష్ణుడి కళ్యాణ మహోత్సవం...

**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క**

**ములుగు/వెంకటాపూర్,నవంబర్28(జనం సాక్షి):** వెంకటాపూర్ నవంబర్ 28 మండల కేంద్రంలోని నాయక పోడు కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవర - కృష్ణుడి కళ్యాణ మహోత్సవానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళ , శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకపోడు కులస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి,లక్ష్మీ దేవర వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవర యొక్క ఆశీస్సులు, ఆశీర్వచనాలు మంత్రి సీతక్కకు అందజేశారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి జంగిలి శ్రీలత రవి,గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్,నాయకులు మిల్కురి ఐలయ్య,చీకుర్తి రమేష్ ,మామిడి శెట్టి స్వామి,కుల పెద్ద మనుషులు గుర్రం రాజు,గుర్రం రమేష్,పెరుక పోశాలు,గాలి సమ్మయ్య,మేకల రాజేష్,ముసలి కనకయ్య, గాలి లక్ష్మణు,పొలం రమేష్,మేకల సమ్మయ్య,ఖమ్మం సారయ్య,పోలం కృష్ణ, గుర్రం సంపత్,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి కోటి,మహిళలు తదితరులు ఉన్నారు.




## సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్**

**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 28 ( జనం సాక్షి ) :** సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకో వాలని బిజెపి పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు. చిల్పూర్ మండలం కృష్ణాజిగూడెం గ్రామంలో ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా బీజేపీ నుండి ఉరడి రాజు ముదిరాజ్ ,దేశాయ్ తండా బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా భూక్య అనిల్ నాయక్ శుక్రవారం జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, నాయకులు సాదం రామ రాజుయాదవ్, భీమన్న యాదవ్, పిట్టల రమేష్, శైలేష్ గౌడ్,ఓబిసి టౌన్ ప్రెసిడెంట్ జనగాం గోధుమల అశోక్ , జనగామ జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రడ పాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి**



**శాయంపేట, నవంబర్ 28 (జనం సాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ ,వార్డు మెంబర్లు ఎన్నికల సన్నాక సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మూడవ విడతగా శాయంపేట మండలంలో జరగనున్న స్థానిక సర్పంచ్ వార్డు మెంబర్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామపంచాయతీకి వచ్చే నిధులలో ఎక్కువ మొత్తం బిజెపి కేంద్ర ప్రభుత్వం ద్వారానే వస్తున్నాయి అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకొని గ్రామాల అభివృద్ధి కి పాటు పడుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి చెందుతనే దేశం అభివృద్ధి చెందుతుంది అనే నినాదంతో ముందుకు వెళుతుంది. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ఈరోజు స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తుంది కనుక ప్రజలు ఇది గమనించి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప,జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, భూతం తిరుపతి,మామిడి విజయ్, బాసని విద్యాసాగర్, వనం దేవరాజ్, గడ్డం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గీతన్నల రణభేరికి భారీగా తరలిన కల్లుగీత కార్మికులు



**ములుగు ప్రతినిధి, నవంబర్ 28(జనంసాక్షి) :** కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాల గడ్డ సూర్యాపేటలో కల్లుగీత రణభేరి బహిరంగ సభ కు 8మండలాల నుండి 1000 మంది గీత కార్మికులు హాజరు కావడం జరిగిందని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవి గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికైనా కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్, గాజుల ఈశ్వర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నక్క యాకయ్య గౌడ్, గండు సదయ్యగౌడ్, తిర్రి సంపత్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, గడ్డం రాజమొగిలి గౌడ్, తాళ్లపల్లి నరేందర్ గౌడ్, సప్పిడి రామ్ నర్సయ్య గౌడ్, జక్కి రాజు గౌడ్, పాల వీరస్వామి గౌడ్, గట్టు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు రాజోలు విద్యార్థిని రోహిత



**కురవి, నవంబర్ 28(జనం సాక్షి):** ఈ నెల 29వ తేదీ నుండి డోర్నకల్ లో జరగనున్న రబ్బీ 17 సంవత్సరాల బాలబాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు రాజోలు ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ధరావత్ రోహిత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రఘువీందర్ , పాఠశాల పి.డి. పి.కాశీనాథ్ తెలిపారు . ఈనెల 23న జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన రోహితకు ప్రధానోపాధ్యాయులు ఎస్. రాఘవేందర్, ఉపాధ్యాయులు దామోదర్, మోహన్ , బీకు చౌహన్,సురేష్ , రవికుమార్ రాజేశ్వరి, కిషన్, వసంత, భవాని, సతీష్ కుమార్ , కిరణ్ కుమార్, నరేష్, ఓం ప్రకాష్, ప్రభాకర్, శ్రీదేవి లు అభినందనలు తెలిపారు.

## ఆచార్య చందాకాంతయ్య శ్రేష్టి జయంతి వేడుకలు



**వరంగల్ బ్యూరో, నవంబర్ 28 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని ఏవివి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఆచార్య చందాకాంతయ్య శ్రేష్టి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగినవి. సభ అధ్యక్షత వహిస్తూ డాక్టర్ నాగబండి నరసింహారావు మాట్లాడుతూ80 ఏళ్ల క్రితం పేద విద్యార్థుల కోసం ఈ సంస్థను స్థాపించి సమాజం కోసం పరితపించాడని కొనియాడారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చందా విజయకుమార్ మాట్లాడుతూ మా నాన్నగారు నడిచిన దారిలో నడుస్తూ సంస్థ యొక్క మనుగడకు విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు అనుక్షణం సహాయం చేస్తూనే ఉంటామన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు వందేమాతరం రవీందర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన విద్యార్థులకు చేయూతనిచ్చి నాణ్యమైన విద్యను అందిస్తూ భవిష్యత్తు తరాల వారికి నిర్ణయాత్మకమైన లక్ష్యాన్ని చేరుటకుకృషి చేస్తున్నారన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు క్రమశిక్షణకు ఏవీవీ మారుపేరు అన్నారు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భుజేందర్ రెడ్డి నేటి విద్యార్థులకు కావలసిన తీరులో అనేక విషయాలను క్షుణ్ణంగా వివరిస్తూ అందజేస్తూ నేటి మన విద్యార్థులు రేపటి ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు ఏవీవీ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ టి వాసుదేవులు ఏ పేద విద్యార్థి మన కళాశాలలో చేరిన మనము ఎంతో శ్రమించి వారికి ఉత్తమమైన విద్యలు అందించుటకు మాఆధ్యాపక బృందం నిరంతనం శ్రమిస్తున్నదన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతల చేత స్వర్ణ పథకములు అందజేయబడినవి రాబోయే రోజులలో విద్యార్థులందరూ జాతి నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరుకున్నారు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమములు సభికులను అలరించినవి.

# నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు

## అదనపు కలెక్టర్ చంద్రయ్య

**నస్పూర్(జనంసాక్షి):**నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు అని నస్పూర్ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ హై స్కూల్ లో గత మూడు రోజులుగా జరిగిన ఇన్స్పైర్ బాలవిజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల ఆవిష్కరణలు పిల్లల భవిష్యత్తును, టాలెంటును బయటకు తీయడం జరుగుతుందని పేర్కొన్నారు ఇప్పుడు 10 ,15 సంవత్సరాల వయస్సు చిన్నపిల్లలు రాబోయే 20 సంవత్సరాల్లో దేశం , దేశ భవిష్యత్తు మీ చేతిలో ఉంటుందని అన్నారు. ప్రభుత్వాలు సైన్స్ కి ప్రాముఖ్యత ఇస్తున్నాయని అనేక రకాల సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు. డీఈవో యాదయ్య మాట్లాడుతూ గతం కంటే ఈ సంవత్సరం కార్యక్రమాన్ని గొప్పగా జరుపుకున్నామని అన్నారు. మన జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి కూడా అర్హత సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు అద్భుత ప్రదర్శనలు చేశారని అన్నారు. అనంతరం ఇన్స్పైర్ కు వివిధ విభాగాలలో రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ కు ఎంపిక అయిన 11 మంది విద్యార్థులకు బాల విజ్ఞానిక ప్రదర్శనలో గెలిచిన వారికి బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్,నస్పూర్ ఎంఈఓ పద్మజ,ఎస్ ఓ విజయలక్ష్మి,ట్రస్మ నాయకులు మల్లెత్తుల రాజేంద్రపాణి, రామకృష్ణారెడ్డి,ఉపేందర్ ,దేవన్న సిద్దయ్య , మైదం రామకృష్ణ,ఊట్ల సత్యనారాయణ వివిధ మండలాల ఎంఈఓ లు,అధికారులు,ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముధోల్ ఎమ్మెల్యే

**భైంసా నవంబర్ 28 (జనం సాక్షి)** : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఆదేశానుసారం మహారాష్ట్రలో నగరపాలిక ఎన్నికలు వచ్చేనెల రెండవ తేదీన ఉండడం చేత ముధోల్ నియోజకవర్గం భాజపా ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అక్కడ జరిగే ప్రచారానికి హాజరయ్యారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ధర్మాబాద్ లో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ. మహారాష్ట్రలోని నయగావ్ తాలూకలోని ధర్మాబాద్ నగరపాలిక ఎన్నికల్లో బాలాపూర్ , రత్నెల్లీ లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నయగావ్ ఎమ్మెల్యే రాజేష్ పవార్ , ఛత్తీస్ గడ్ ఎమ్మెల్యే విజయ్ కుమార్ నాయుడు , పున్నం థాయ్ పవార్ ,పాల్గొనడం జరిగింది.

# ఖానాపూర్ 14 నామినేషన్ల స్వీకరణ

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 28(జనం సాక్షి) :** సత్తన్పల్లిలో నామినేషన్ వేసిన తర్లపాడ్ సర్పంచ్ అభ్యర్థి సచిన్, సత్తన్పల్లిలో నామినేషన్ వేసిన సేవ్యానాయక్ండా సర్పంచ్ అభ్యర్థి భుక్య లక్ష్మి, సత్తనపల్లిలో నామినేషన్ వేసిన తర్లపాడ్ సర్పంచ్ అభ్యర్థి నాగేశ్, ఖానాపూర్ సర్పంచ్ మండల ఎన్నికలకు సంబందించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మండలంలో రెండోరోజు కొనసాగింది. మండలంలోని 7 క్లస్టర్ల పరిధిలోని నామినేషన్ కేంద్రాల్లో శుక్రవారం 14 నామినేషన్లు స్వీకరించినట్లు ఎంపీడీవో రమాకాంత్ తెలిపారు.. మండలంలోని రాజూరా, మస్కాపూర్, సత్తన్పల్లి, సుర్జాపూర్, గోసంపల్లె, పాత ఎర్లాపూర్, బీర్నంది గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలను ఎంపీడీవో సందర్శించారు. ఆయన వెంట ఎంపీవో రత్నాకర్రావు, తదితరులున్నారు.

# ఏకగ్రీవంగా సర్పంచ్ మహావీర్ తాండ గ్రామం



**సారంగాపూర్, నవంబర్28 (జనంసాక్షి) :** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందడి కొనసాగడంతో. పలు ఆసక్తికర పరిణామాల నడుమ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యింది. దీంతో సారంగాపూర్ మండలం మహావీర్ తండా గ్రామంలో 500 ఓటర్లు ఉన్నారు. ఎస్టి మహిళ రిజర్వేషన్ రావడంతో తండా ప్రజలు శుక్రవారం సామరస్య కంగా పరిష్కరించుకొని ప్రతిపక్ష పోటీ లేకుండానే ఏకగ్రీవంగా ఆడే పంచి బాయి దిలీప్ లను ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు ప్రధాన పాత్ర పోషిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

# ఉద్యోగులకు పదవి విరమణ సహజం

## జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్

**గూడూరు,నవంబర్28(జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమాని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భూక్య రవి రాథోడ్ఈఅన్నారు. శుక్రవారం గూడూరు మండలం అయోధ్యపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు సామాజిక ఆరోగ్య అధికారి సుభాషిణి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి రవి రాథోడ్, అయోధ్యపురం వైద్యాధికారి డాక్టర్ యమున కలసి ఆమెను శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్బంగా భుక్య రవి రాథోడ్ మాట్లాడుతూ వారి శేష జీవితం ఆయుర ఆరోగ్యంతో వారి కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని కోరుతూ వీరి జీవితంలో 37 సం,,లు సర్వీస్ పూర్తి చేసుకోన్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పి హెచ్ సి వైద్య అధికారి డాక్టర్ యమున,హెచ్ఈ రాజు,హెచ్ ఈ ఓ లోక్య నాయక్,హెచ్ ఎస్



గణేష్,హేమలత,అరుణ,హెల్త్ అసిస్టెన్స్ సర్దార్ బాబు,లాలూ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్పత్తి, ఉత్పాదకత రక్షణపై జిఎం సమీక్ష



**శ్రీరాంపూర్(జనంసాక్షి) :** ఏరియా సింగరేణి ఆర్కే7 గనిలో సూపర్వైజర్లు,అధికారులతో జిఎం శ్రీనివాస్ ఉత్పత్తి, ఉత్పాదకత రక్షణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆర్కే 7 గనికి నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించడానికి ప్రతి ఒక్కరూ ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని,సూపర్వైజర్లు ముందు చూపుతో ఉండి రక్షణతో ఉత్పాదకు కృషి చేయాలని సూచించారు. ఉద్యోగుల హాజరు శాతాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని,గనిలో ఎస్డిఎల్ యంత్రాల వినియోగాన్ని పెంచాలని సూచించారు.రాబోవు నాలుగు నెలలు కీలకమైనవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీజిఎం ఐఇడి పి రాజన్న,గని మేనేజర్ తిరుపతి,గ్రూప్ ఇంజనీర్ మోహన్,గని రక్షణాధికారి సంతోష్ రావు,పి ఒ శంతన్,సూపర్వైజర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటపాటలతో అభ్యసనమే భవిష్యత్తు నిర్మాణం డీఈఓ భోజన్న

**నిర్మల్ బ్యూరో, నవంబర్28(,జనంసాక్షి) :** ప్రాథమిక విద్య జీవన పునాది కావడంతో విద్యార్థులు ఆటపాటలతో, ఆనందభరిత వాతావరణంలో అభ్యసనం కొనసాగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న సూచించారు. శుక్రవారం నిర్మల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఈద్గావ్ ను సందర్శించిన ఆయన విద్యార్థులతో కలసి మాట్లాడి, సృజనాత్మక ఆలోచన, క్రమశిక్షణ, సాధనతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే అంశాలను శ్రద్ధగా వింటూ పాఠ్యపుస్తకాలు, వర్క్ పుస్తకాలను క్రమం తప్పకుండా సాధన చేయాలని సూచించారు. ముఖ్యంగా మూడో తరగతి విద్యార్థులు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పరీక్షకు నిష్టగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు నీరజా రాణి, రోహిదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళణం వాల్ పోస్టర్ విడుదల చేసిన సీఎండీ

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సిఈఆర్ క్లబ్బులో డిసెంబర్ 28న జరిగే ఉద్యోగ క్రీడా కారులు,కళాకారులు,అధికారుల ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ని ఆత్మీయ సమ్మేళనం కో ఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి,రిటైర్డ్ డీవైజీఎం (పర్సనల్) ప్రేమ్ కుమార్,సీనియర్ క్రీడాకారుడు గోవర్ధన్లు సింగరేణి సీఎండీ బలరామ్,డైరెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి విడుదల చేశారు. సమ్మేళనం కో ఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30 న జరగవలసిన ఆత్మీయ సమ్మేళణం అనివార్యకారణాల వల్ల డిసెంబర్ 28కి వాయిదావేసి జరుపుకోవడం జరుగుతుందన్నారు. సమ్మేళణానికి శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారని,సింగరేణి సీఎండీ బలరామ్ ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. క్రీడాకారులు,రిటైర్డ్ మెంట్ క్రీడాకారులు,స్పోర్ట్స్ సూపర్వైజర్,కోఆర్డినేటర్లు పాల్గొంటారన్నారు. కమిటీ కన్వీనర్ జీ ఆదిరెడ్డి,కమిటి సభ్యులు మాట్లాడుతు ఈ నెల 30న కోలిండియా కబడ్డీ పోటీలు,డిసెంబర్ 8 నుంచి సేఫ్టీ వారోత్సవాలున్నందున ఆత్మీయ సమ్మేళణాన్ని డిసెంబర్ 28న జరుపుకోవడానికి కమిటి నిర్ణయించిందని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులు, రిటైర్డ్ జీఎంలు,అధికారులు,కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీ సాయి వృద్ధాశ్రమానికి నేతాజీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చేయూత



**సారంగాపూర్, నవంబర్ 28 (జనం సాక్షి)** సారంగపూర్ మండలంలోని కౌట్ల బి. గ్రామంలో గల నేతాజీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంతో ఉదార స్వభావంతో శ్రీ సాయి అనాథ వృద్ధాశ్రమం నస్పూర్ మంచిర్యాల జిల్లా వారికి 6700 ఆర్థిక సహాయంగా అందజేశారు. విద్యార్థులు వృద్ధులకు సహాయం చేయాలనే సంకల్పంతో వీధులలో తిరుగుతూ పోటీపడి విరాళాలు సేకరించారు. వారు విద్యార్థులను ప్రోత్సహి%శీ%చేందుకు బంగారు మరియు వెండి పథకాలను అందజేసి విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. భవిష్యత్ లో వాళ్ళు ఇలాంటి మరెన్నో సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆసక్తిని సేవా దృక్పథం కలిగించాయి.. ఈ కార్యక్రమంలో ప్రాధానోపద్యాయులు గంగాధర్, శ్రీ సాయి అనాథ వృద్ధాశ్రమ సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మెజారిటీ గ్రామపంచాయతీలో బిజెపి మద్దతు దారులను గెలిపించాలి

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో నంబర్ 28 ( జనం సాక్షి)** : గ్రామ పంచాయతీలకు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన మద్దతు దారులు మెజార్ స్థానాల్లో గెలవాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు అన్నారు. శుక్రవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు గెలవడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. బిజెపిలో చేరిన వారిలో బెజ్జూర్ మండల మాజీ జెడ్పి టీ సి సభ్యులు భక్త రామచందర్, మాజీ ఎంపిటిసి పార్వతి, చింతలమానపల్లి మండలం బారెగూడ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు వాట్ బాబురావు, ఉప సర్పంచ్ మొ ర్ల పెంటయ్య, తదితరులు చేరారు.

## కాంగ్రెస్‌కు షాక్

### సారంగాపూర్,సొన్ మండల నాయకులు బీజేపీలో చేరిక



**నిర్మల్ బ్యూరో, నవంబర్28,(జనంసాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న వేల కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. సారంగాపూర్ మండల పరిధిలోని ఇప్పచెల్మ, హనుమాన్ తండా, సేవాదాస్ నగర్, బోరింగ్ తండా, లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు.అదేవిధంగా సొన్ మండలంలోని సాకేర గ్రామానికి చెందిన తాజీమాజి వార్డు మెంబర్ లక్ష్మి ఉదయ్, శ్రావణ్, కిరణ్ తో పాటు పలువురు కార్యకర్తలు బీజేఎల్పీ నేత యేలేటి మాహేశ్వరెడ్డి సమక్షంలో కాషాయ కాండవ కప్పుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను ఘనవిజయం సాధించేలా ప్రతీ ఒక్కరూ చురుకుగా పనిచేయాలని, గ్రామాల అభివృద్ధి కోసం సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నారాయణ, వినోద్, ప్రకాష్, రవి, రంజిత్ తో పాటు ఇతర గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## చంద్రవెల్లి సొసైటీ ద్వారా భీమా చెక్కు పంపిణీ



**బెల్లంపల్లి, నవంబర్ 28, (జనంసాక్షి)** : బెల్లంపల్లి మండలంలోని చాకెపల్లి గ్రామానికి చెందిన జంభి భూదేవి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చంద్రవెల్లి హెడ్ క్వార్టర్ బెల్లంపల్లిలో మృతురాలు పంట రుణం తీసుకోగా ఆమె పేరిట భీమా కంపెనీకి సొసైటీ వారు ఇన్సూరెన్స్ కట్టడంతో రెండు లక్షల ఇన్సూరెన్స్ మంజూరు అయింది. బీమా మంజూరు అయిన చెక్కును శుక్రవారం మంచిర్యాల జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్టర్ జీ సందీప్ కుమార్, లక్షెట్టిపేట-2 ఏడిసిసి బ్యాంక్ సూపరవైజర్ బోగ మౌనిక , శ్రీనివాస్, పిఏసిఎస్ సీఈవో వెంకటస్వామి చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యురాలు వసంతకు రెండు లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా సహకార అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ పంట ఋణం పొందిన ప్రతి రైతు బీమా చేయించుకోవాలని, బీమా చేయించుకుంటే ధీమాగా ఉండవచ్చని అన్నారు.



## దార్శనికుడు జ్యోతిబా పూలే

**దస్తూరాబాద్, నవంబర్ 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జ్యోతిబా పూలే జయంతి వేడుకను ఘనంగా జరుపకున్నామని తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ తెలిపారు. వేడుకను పురస్కరించుకొని పూలె చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య లేకపోతే జ్ఞానం నశిస్తుంది. జ్ఞానం లేకపోతే అభివృద్ధి లోపిస్తుంది. అభివృద్ధి లేకపోతే సంపద నశిస్తుంది" అని గాఢంగా విశ్వసించిన మహనీయులు జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. చీకటి నుండి వెలుగులకు, అంధకారం నుండి ఆకాశంవైపుకు ,అజ్ఞానం నుండి జానజ్యోతి వైపు, అసమానత నుండి సమానత్వం వైపు దారి చూపిన దార్శనికుడు, సమసమాజపురోగతిని ఆశించిన సూరీడు, ఆడపిల్ల చదువు అవనికే వెలుగని అమలు చేసి నిరూపించిన మహా సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీటీ యాదవరావు, ఆర్ఐ లు రచన, ఆర్తి, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలలో సిపిఆర్‌పై అవగాహన సదస్సు

**నేరడిగొండ నవంబర్28(జనంసాక్షి):** సీపీఆర్ అత్యవసర పరిస్థితుల్లో ఒక వ్యక్తి జీవితాన్ని నిలబెడుతుందని డా.సద్దాం అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక పిహెచ్ సి డాక్టర్ సద్దాం ఆధ్వర్యంలో సీపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రమాదవశాత్తు వ్యక్తులు అకస్మాత్తుగా నిశ్చలస్థితిలో ఉన్నప్పుడు,కరెంట్ షాక్కు గురైనప్పుడు వారిని ఏ విధంగా రక్షించాలో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు.సీపీఆర్ అత్యవసర పరిస్థితుల్లో ఒక వ్యక్తి జీవితాన్ని నిలబెడుతుందని అన్నారు. విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో ఈ సీపీఆర్ చేసి ఆపదలో ఉన్న వారిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ యం స్వామి,ఆరోగ్య కళాశాల నోడల్ ఆఫీసర్ ఉపేందర్ రెడ్డి హెచ్ఆర్ఓ రవిందర్ హెల్త్ సూపర్వైజర్ సంతోష్ సాయన్న హెల్త్ అసిస్టెంట్ విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బిఎస్పి ఆధ్వర్యంలో ఘనంగా పూలే వర్ధంతి

**బెల్లంపల్లి, నవంబర్ 28, (జనంసాక్షి)** : బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బిఎస్పి జిల్లా ఇంచార్జి దాగం శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే తన కోసం కాకుండా సమాజం కోసం, సమాజ శ్రేయస్సు కోసం తన సర్వసం ధారపోశాడన్నారు. ఆయన ఆశయ సాధనకై మనమంతా ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధనకై నిక్కచ్చిగా కృషి చేస్తున్నది కేవలం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అన్నారు. బీసీ రిజర్వేషన్లు బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని, బిసి రిజర్వేషన్లకు ఆర్టికల్ 9 షెడ్యూల్ ద్వారా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నాగుల కిరణ్ బాబు, జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షుడు రహీం బాబా, బెల్లంపల్లి పట్టణ నాయకులు తాటిపెల్లి అభిలాష్, అంగూరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ను సందర్శించిన జీసిడిఓ



**నెరడిగొండ నవంబర్(జనంసాక్షి):** మండలంలోని ఆశ్రమ బాలికల పాఠశాల కుంటాల ను జిసిడీఓ మెస్రం ఛాయ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో సమావేశమై ,10 వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే కస్టపడి చదివి అందరూ పాస్ కావాలి అని సూచించారు . 10 వ తరగతి లో 100 శాతం పాస్ కావాలి అని నిర్వహిస్తున్న " మిషన్ లక్ష్యం" కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న స్లిప్ టెస్ట్ ను పరిశీలించడంజరిగింది. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారూ అనంతరం విద్యార్థుల ఆరోగ్య రికార్డు లను పరిశీలించి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు పరిశీలిస్తూ ఉండాలని ఏఎన్ఏంకి సూచించారు.సిక్ రూమ్ ను ,మందులను పరిశీలించారు. మంచి నీరు కోసం ఉపయోగించే ఆర్ ఓ ప్లాంట్ ను పరిశీలించారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయాలి



**కాసిపేట నవంబర్ 28 ( జనంసాక్షి)** : నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద తగు ఏర్పాట్లను, చేయాలని పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, సూచించారు. శుక్రవారం కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్,సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల, నమూనా ప్రవర్తన నియమావళి, రాజకీయ పార్టీల నాయకులు,మరియు అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం వహించిన, తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపిఓ షేక్ సప్దార్ అలీ, సీనియర్ సహాయకులు ఏ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సీఓ రాజేందర్ పాల్గొన్నారు

## బెల్లంపల్లి ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**బెల్లంపల్లి, నవంబర్ 28, (జనంసాక్షి)** : బెల్లంపల్లి పట్టణ ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల్లో 50 మందికి పైగా సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మహమ్మద్ గౌస్ భాయ్, ఉపాధ్యక్షునిగా షేక్ ఫైన్, కోశాధికారిగా మేడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అస్లాం మహమ్మద్, షేక్ బాబా, సహాయ కార్యదర్శిగా ఆసంపల్లి గోపి, న్యాయ సలహాదారుగా హైకోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ భాయ్ మాట్లాడుతూ ఫ్రూట్ మార్చంట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రోడ్డు విస్తరణలో షాపులు, తోపు బండ్లు కోల్పోయిన ఫ్రూట్ వ్యాపారులకు తగు స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. తన నియామకానికి, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కృషి చేసిన ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.



# పిట్ట కొంచెం తోక ఘనం

## ఆదిలాబాద్ అడవుల్లో సంచారం

## అందాలారబోస్తున్న ఇండియన్ పారడైస్ ఫ్లై క్యాచర్

**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి):** పిట్ట కొంచెం తోక ఘనం, ఇదేంటి అనుకుంటున్నారా? నిజమే ఈచిత్రంలో మీరు చూస్తున్న పిట్ట పేరు ఇండియన్ ప్యారడైజ్ ఫ్లై క్యాచర్, ఇది ప్రస్తుతం అంతరించి పోయే దశలో ఉందని వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ నిపుణులు చెబుతున్నారు. ఈ పిట్ట చూడడానికి చాలా చిన్నదిగా ఉంటుంది. కానీ దీని తోక మాత్రం అమాంతం పొడవుగా ఉంటుంది. గాలి వీస్తున్న కొద్ది దీని తోక గాలిలో నాట్యం చేస్తున్నట్లు మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది. అంతే కాదు దీని నొసలిపై నీలి రంగులో పొడవాటి జుట్టు కలిగి గాలికి అటూ ఇటూ తిప్పడం ఈ పిట్ట అలవాటు. ప్రస్తుతం ఈ పిట్టలు ఎక్కడా కనిపించడం లేదు. ఈ పిట్ట ఫోటోను ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ శుక్రవారం కవ్వాల్ అభయారణ్యంలో తన కెమెరాల్లో బంధించాడు.



# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన తహసీల్దార్

**దస్తూరాబాద్, నవంబర్ 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మల్లాపూర్ ఆశ్రమ పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నామని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం ను అందించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలేత్తకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ యాదవరావు , ప్రధానోపాధ్యాయుడు నాందేవ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి చిట్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**నిర్మల్ టౌన్, నవంబర్ 28, (జనంసాక్షి)** నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం శ్రీనిధి చిట్స్ , లయన్స్‌క్లబ్ వారియర్స్ అద్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శ్రీనిధి చిట్స్ నిర్మల్ శాఖ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా చిట్స్ మేనేజర్ నాచం సతీష్ మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో రక్తం లేక ఎంతోమంది ఇబ్బందులకు గురైతున్నారని, అలా జరుగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాల వల్ల ఆపదలో ఉన్నవారికి కొంతవరకైనా మేలు జరుగుతుందన్నారు. ఈ రక్త దాన శిబిరంలో 18 మంది సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు సుమిత్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్, శ్రీనిధి చిట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చకూడదు



**నెరడిగొండ నవంబర్28 (జనంసాక్షి):** ప్రతిరైతు తమ పంటకాలం పూర్తి కాగానే పంట అవశేషాలు నేలలో కలియ దున్నినట్లు అయితే నేలలో సేంద్రీయ కార్బనం అభివృద్ధి చెందుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి కె శ్యామ్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని చించొలి, తేజాపూర్ గ్రామ రైతులతో కలసి పంట అవశేషాలను కాల్చడం వలన నెల ఆరోగ్యం దెబ్బతిందని వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట అవశేషాలు నెలలో కలియ దున్ని తరువాత సింగిల్ సూపర్ పాస్ఫేట్ ను చల్లినట్లైతే పంట అవశేషాలు నెలలో తొందరగా డికంపోస్ట్ అవుతాయి. నేల గుల్లబరుతుంది, పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని, నెలలో నీటిని నిలుపుకునే సామర్థ్యం వృద్ధి చెందుతుంది, నేలలో పోషకాల లభ్యత పెరుగుతుంది కావున పంట అవశేషాలను రైతు సోదరులు కాల్చకూడదని, పంట అవశేషాల ను కాల్చడం వలన నేల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా వాతావరణ కాలుష్యం ఏర్పడి అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయి కావున తగిన జాగ్రత్తలు తీసుకొని పంట అవశేషాల ను నేలలో కలియ దున్ని అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సలహాలు సూచనలు అందించారు.

# ఎన్నికల తర్వాత బకాయిదారులపై చర్యలు : ఆర్డీవో డీ.ఎస్ వెంకన్న

**పాలకుర్తి. నవంబరు 28(జనంసాక్షి)** శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంకు బకాయి పడ్డ కాంట్రాక్టర్లపై స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్టేషన్ఘన్పూర్ ఆర్టీవో డీ.ఎస్. వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, దేవస్థానం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2008 నుంచి 2019 వరకు కొబ్బరికాయలు, కొబ్బరి ముక్కల కాంట్రాక్టర్ టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు దేవస్థానంకు బకాయిపడ్డారని 11 సంవత్సంరాలుగా డబ్బులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వానభాషాషేర్ దృష్టికి తీసుకెళ్లి ఎన్నికల తర్వాత టెండర్ దారులపై చట్టపరమైన చర్యలు తీపుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సరస్వతీ, ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ సిబ్బంది వెంకటయ్య. రాములు. తదితరులు ఉన్నారు.




# వేర్వేరు వివాదాలతో ఇద్దరు ఆత్మహత్య

**మరిపెడ నవంబర్ 28 (జనంసాక్షి) :** వేరు వేరు వివాదాలతో ఇద్దరు మహిళలు ఆత్మహత చేసుకున ఘటన మరిపెడ మండలం లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మండలం గిరిపురం రెవెన్యూ పూసల తండ కి చెందిన సరిత (26)మరియు మరిపెడ మాకుల తండ కి చెందిన గుగులోత్ సరోజ 45 ఇద్దరు వేరు వేరు కారణాల వల్ల పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నారు ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులకు సరితకు ఒక బాబు ఒక పాప,ఉన్నారు సరోజ కు ఇద్దరు పిల్లలు భర్త ఉన్నట్లు పోలీసులు తెలిపారు

# గర్భస్రావ నియంత్రణ చట్టంపై కమిటీ సభ్యులతో సమీక్ష

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 28 (జనం సాక్షి) :** శుక్రవారం హనుమకొండజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య అధ్యక్షతన డీఎంహెచ్వో కార్యాలయంలో గర్భస్రావ నియంత్రణ చట్టం కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో అనుమతి పొందిన ఆసుపత్రుల్లో జరుగుతున్నటువంటి అబార్షన్లు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను చర్చించడం జరిగింది. అబార్షన్లు ఎక్కువగా నమోదవుతున్నటువంటి హాస్పిటల్ ల లో ఆడిట్ నిర్వహించాలని, వారు నమోదు చేస్తున్న కారణాలను పరిశీలించాలని, ఆర్ఎంపీలను ఈ విషయంలో ఎక్కువగా మానిటరింగ్ చేయాలని, సభ్యులు సూచించారు. 12 నుండి 20 వారాల వరకు ఒక గైనకాలజిస్టు20- 24 వారాల వరకు ఇద్దరు గైనకాలజిస్టుల పర్యవేక్షణలో చట్టంలో పేర్కొన్న కారణముల ప్రకారం అనుమతి పొందిన ఆసుపత్రిలో నిర్వహించవచ్చునని ప్రైవేట్ ఆస్పత్రులకు 24 వారాల పైబడినవారువగర్భస్రావానికి వచ్చినట్లయితే వారిని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి రెఫర్ చేయాలని, ముగ్గురు సభ్యులతో కూడిన మెడికల్ బోర్డు పరిశీలించి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ ఏంటీపి చట్టం సురక్షితమైన గర్భస్రావ సేవలను అందించేందుకు, అసురక్షిత గర్భస్రావాల వల్ల కలిగే మాతృ శిశు మరణాలను తగ్గించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనుమతి పొందిన ఆసుపత్రులు తాము చేసే ప్రతి అబార్షన్ కు సంబంధించిన రికార్డులను నమోదు చేసి రిపోర్టులను ప్రతి నెల డీఎంహెచ్ఓ కార్యాలయానికి సమర్పించాలన్నారు. ఈ కమిటీ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి , కమిటీ సభ్యులు డాక్టర్ ఎల్ రాధిక, డాక్టర్ కే రాధిక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మహేష్, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమతి గంగాభవాని, ఎఫ్ఎంఎం స్వచ్ఛంద సంస్థ శ్రీకాంత్, మాత శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, స్టాటిస్టికల్ అధికారి జి ప్రసన్నకుమార్, డెమో వి అశోక్ రెడ్డిపాల్గొన్నారు



# అవ్వకు ఆసరగా నిలిచిన ఓకేఆర్ కృష్ణంరాజు



**ఖానాపూర్ రూరల్ 28 నవంబర్ (జనం సాక్షి):** ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామానికి చెందిన ఈదుల్ల మల్లవ్వ కు ఇద్దరు కొడుకులు మరణించగా ఎవరు లేని పరిస్థితి ఏర్పడింది దీంతో మల్లవ్వ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణం లో కాలు విరిగి పని చేయలేని స్థితిలో ఉంది విషయం తెలుసున్న ఓకేఆర్ ఫౌండేషన్ వ్యవస్థ పకులు కృష్ణంరాజు వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు ఓకేఆర్ ఫౌండేషన్ మిత్రబృందం ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి వృద్ధుడు మృతి

**చిట్యాల,నవంబర్ 28( జనం సాక్షి):**మనస్థాపంతో పురుగుల మందు సేవించి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బోరగాల అశోక్ కథనం ప్రకారం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ రాజీరు (68) తన భార్య గత నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందింది. అప్పటినుండి శ్రీరామ్ రాజీరు ఇంటి వద్ద ఒక్కడే ఉంటూ వ్యవసాయం చేసుకుంటు జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. తన భార్య చనిపోవడంతో ఒంటరివాడైన శ్రీరామ్ రాజీరు మానసికంగా బాధపడుతూ శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 8 గంటలకు గుర్తు తెలియని పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పరకాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. మృతుడి కుమారుడు శ్రీరామ్ రఘుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ఘనంగా ' జ్యోతిరావు పూలే ' వర్ధంతి



**మంగపేట నవంబర్ 28(జనంసాక్షి) :** సమాజంలోని కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని దారపోసిన మహాత్ముడు జ్యోతిరావు( జ్యోతిబా) పూలే 135 వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మల్లూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా పూలే చిత్రపటానికి ఘనంగా ఆయన నివాళులర్పించారు. అనంతరం ఆ పాఠశాల ఆంగ్ల బోధకుడు అల్లెం నాగభూషణం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే వర్ధంతి ని ప్రతి సంవత్సరం నవంబర్ 28 తేదీన జరుపుకుంటారు అని ఆయన 1890 నవంబర్ 28న మహారాష్ట్రలోని పూనాలలో మరణించారు అని తెలిపారు. ఆయన మరణానంతరం నుండి పూనాలలో ఉన్న మహాత్మా పూలే మెమోరియల్ వద్ద ప్రజలు గుర్తుచేసుకుంటారు అని వారు గుర్తుచేశారు. అలాగే జ్యోతిరావు పూలే విద్యాసంస్కరణలలో భాగంగా బాలికల పాఠశాల 1848లో సావిత్రీబాయితో కలిసి భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. కుల, లక్ష్యరచి లేని విద్య, అన్ని కులాల, వర్గాల పిల్లలకు ఉచితంగా విద్య అందించాలని నొక్కిచెప్పారు.పాఠ్యప్రణాళికలో మార్పు సాంప్రదాయ విద్యకు బదులుగా ఆచరణాత్మక, జీవితానికి ఉపయోగపడే విషయాలను చేర్చారు. ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన బోధనను ప్రోత్సహించారు. సామాజిక స్వేచ్ఛ లో భాగంగా విద్య ద్వారా మహిళలకు స్వయం నిర్ణయం కల్పించి, సమాజంలో సమానత్వాన్ని పెంపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాలి రాంబాబు, రవీందర్ రెడ్డి, జమీల్, రఘు, రవి, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో ఉత్తమ బహుమతి అందుకున్న వంగేటి కుమారస్వామి




**ఆత్మకూరు, నవంబర్ 28 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన వంగేటి కుమారస్వామి పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు కనబరిచినందుకు గాను ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ అందుకున్న కుమార్ స్వామికి నీరుకుళ్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# 30న వైబ్రాంట్ అకాడమీ టాలెంట్ టెస్ట్




**హనుమకొండ ప్రతినిధి (జనం సాక్షి ) :** హనుమకొండ నగరంలో వైబ్రాంట్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్న స్కాలర్ షిప్ కమ్ ఎర్లీ అడ్మిషన్ టెస్ట్ ఈనెల 30 ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ చిట్టి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క సృజనాత్మకతను వెలికి తీయడానికి ఆదివారం 30 నవంబర్ రోజున టాలెంట్ టైం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . దేశంలోని అగ్రగామి విద్యాసంస్థ అయిన వైబ్రాంట్ అకాడమీ లో వేల సంఖ్యలో ఐఐటి నీట్ సీట్లను సాధించడం జరిగింది కావున అదే స్ఫూర్తితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని నిరూపించడానికి ఇది ఒక్క గొప్ప అవకాశంగా భావించి అధిక సంఖ్యలో పాల్గొనగలరు ఇట్టి పరీక్షల్లో ఉత్తీర్ణత కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు ట్యూషన్ ఫీజు పూర్తి ఉచితం కల్పించడానికి నిర్ణయించడమైనది. మిగతా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మార్కుల ఆధారంగా ట్యూషన్ ఫీజులో కొంత రాయితీ ఇవ్వడానికి నిర్ణయించడం అయినది. అదేవిధంగా ప్రతి స్కూల్ లో జరిగిన స్కాలర్ షిప్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులకు ట్యూషన్ ఫీజులో రాయితీ ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ శేషు కుమార్, అకాడమీ హెడ్ రామకృష్ణ, ఏ జి ఎం ఎస్ గుండాల రాజు, మాలోత్ నారాయణ సింగ్, దండు రాజు, మరియు కోఆర్డినేటర్ రాము మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 99630 177 99

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీఐ, ఎస్సై





**టేకుమట్ల నవంబర్ 28 జనంసాక్షి :** టేకుమట్ల మండలంలో రాబోవు రెండో విడత స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్స్ దృష్ట్యా టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ టేకుమట్ల ఎస్సై సుధాకర్ అనంతరం మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో , సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా పగడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించిందని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఓటర్లకు తగు రక్షణ కల్పించాలని మొబైల్ లోపలికి తీసుకెళ్లకుండా చూడాలని ఎలక్షన్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలలో తగు ఏర్పాటు చేయాలని సూచించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తహసిల్దార్ ముందు బైండోవర్ చేసి కౌన్సిలింగ్ ఇచ్చామని ఇలాగే ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడిన యెడల కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని చిట్యాల సిఐ హెచ్చరించారు

**బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్**

టేకుమట్ల మండలంలో రాబోవు రెండో విడత స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్స్ దృష్ట్యా టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించిన చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ టేకుమట్ల ఎస్సై సుధాకర్ అనంతరం మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో , సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా పగడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించిందని తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఓటర్లకు తగు రక్షణ కల్పించాలని మొబైల్ లోపలికి తీసుకెళ్లకుండా చూడాలని ఎలక్షన్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలలో తగు ఏర్పాటు చేయాలని సూచించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తహసిల్దార్ ముందు బైండోవర్ చేసి కౌన్సిలింగ్ ఇచ్చామని ఇలాగే ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడిన యెడల కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని చిట్యాల సిఐ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# నామినేషన్ల స్వీకరణకు 10 క్లస్టర్ గ్రామాల ఏర్పాటు

**30 గ్రామాల సర్పంచులు, 258 వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ**

**చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్**

**చెన్నారావుపేట, నవంబర్ 28 (జనం సాక్షి):** సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించడానికి 10 క్లస్టర్ గ్రామాలను ఏర్పాటు చేసినట్లు చెన్నారావుపేట మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్ తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 30 గ్రామాలలో మూడో విడత సర్పంచ్ ఎన్నికలు డిసెంబర్ 17న నిర్వహించనున్నట్లు తెలిపారు. 30 గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు, 258 వార్డుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికలలో అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి చెన్నారావుపేటలో చెన్నారావుపేట, జోజిపేట నారాయణ తండా, అక్కల్ చెడ గ్రామాలు, ఖాదర్ పేటలో ఖాదర్ పేట, తిమ్మరాయిని పహాడ్, గొల్లపల్లె గ్రామాలు, అమీనాబాద్ లో అమీనాబాద్, పత్తి నాయక్ తండ, సూర్యాపేట తండా, గొల్లభామ తండా గ్రామాలు, జల్లిలో జల్లి, శంకరం తండా, బాపునగర్ గ్రామాలు, లింగగిరిలో లింగగిరి, తోపనగడ్డ తండా, కందిగడ్డ తండా గ్రామాలు, భోజేరువులో భోజేరువు, పుల్లయ్యబోడు తండా గ్రామాలు, పాపయ్య పేటలో పాపయ్యపేట, అమృతండా, ధర్మ తండా గ్రామాలు, ఉప్పరపల్లిలో ఉప్పరపల్లి, జీడిగడ్డ తండా గ్రామాలు, కోనాపురంలో కోనాపురం, కాల్ నాయక్ తండ, లింగాపురం గ్రామాలు, ఎల్లయ్యగూడెంలో ఎల్లయ్యగూడెం,



బోడ మాణిక్యం తండా, చెరువుకొమ్ము తండా, 16 చింతల తండా గ్రామాల అభ్యర్థులు నామినేషన్లు వేయాలని సూచించారు. డిసెంబర్ 3 వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. 6వ తేదీన స్క్రూటినింగ్, 9వ తేదీన విత్ డ్రా, పోటీ చేసే అభ్యర్థుల పబ్లికేషన్, గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్నికలు(పోలింగ్) జరుగుతుందని, 2 గంటలకు ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని సూచించారు. ఈ అవకాశాన్ని గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రేగొండ, గూడేపల్లి గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అభ్యర్థులకు సమాన అవకాశాలను కల్పించాలని, అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, శాంతి యుత వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణం స్పందిస్తూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. మొదటి విడత నామినేషన్లకు 29వ తేదీ చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు అధికంగా ఉంచాలని, నామినేషన్లు వెంట వెంటనే స్కాన్ చేసి ఎన్నికల సంఘానికి పంపించేందుకు జి.పి.ఓ లను అదనపు సిబ్బందిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నామినేషన్



దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధ్రువపత్రాలతో నామినేషన్ కేంద్రాలను సంప్రదించాలని, సహాయతకు హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాల నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ప్రారంభించాలని లావా దేవీలు కచ్చితంగా బ్యాంకు ఖాతా నుండి జరపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులు రవికుమార్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల వ్యయ వివరాల కోసం బ్యాంకు ఖాతా ప్రారంభించాలి**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాల కోసం నూతన బ్యాంక్ ఖాతా ప్రారంబించడంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బ్యాంకర్లకు సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల వ్యయ వివరాల ఖర్చులు నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించుటలో ఆలస్యం జరుగుతున్నదని జాప్యం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంకు సూచించారు. జాప్యానికి అవకాశం లేకుండా బ్యాంకర్లు సహకరించాలని తెలిపారు. ఎన్నికల సంగం ఆదేశాల ప్రకారం ఎన్నికల వ్యయాల నిర్వహణ కోసం ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ప్రత్యేకంగా బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని తెలిపారు. బ్యాంక్ ఖాతాలు ఏ జాతీయాకృత బ్యాంకుల్లో నైనా తెరవవచ్చునని, ఇప్పటికే ఉన్న బ్యాంక్‌లు నూతన ఖాతా ఇవ్వలేని పరిస్థితిలో, అదే బ్యాంకు తక్షణం కరెంట్ అకౌంట్ సౌకర్యాన్ని కల్పించవచ్చని, అన్ని బ్యాంకులు ఎన్నికల అభ్యర్థులకు ప్రాధాన్యతా ప్రాతిపదికన బ్యాంక్ ఖాతాలు ప్రారంభించేందుకు జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ ద్వారా సంబంధిత అధికారుల ద్వారా సూచనలు జారీ చేయాలని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాంకులు తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## గ్రామాల్లో ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వర్తించాలి

**చెన్నారావుపేట, నవంబర్ 28 (జనం సాక్షి):** గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలతో ఎన్నికల నియమావళి, కోడ్ ఆఫ్ కండక్ట్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చెన్నారావుపేట మండలంలోని 30 గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు మూడో విడత నిర్వహించనున్నట్లు తెలిపారు. నామినేషన్లు స్వీకరించడానికి 10 గ్రామాలను క్లస్టర్లుగా విభజించినట్లు తెలిపారు. క్లస్టర్ గ్రామాలలో డిసెంబర్ 3 వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. 6 వ తేదీన స్క్రూటినింగ్, 9వ తేదీన విత్ డ్రా, పోటీచేసే అభ్యర్థుల పబ్లికేషన్, గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. 17వ తేదీన బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎన్నికలు (పోలింగ్) నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలను వెల్లడించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు ఎన్నికల నిర్వహణ, నియమ నిబంధనలపై శిక్షణను ఇచ్చారు.



## రెండవ రోజు వరంగల్ జిల్లా సైన్స్ ఫెయిర్ కు పోటెత్తిన విద్యార్థులు

**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 28(జనంసాక్షి):** వరంగల్ ఉర్సు గుట్ట తాళ్ళపద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ మరియు ఆర్ బి వి పి సైన్స్ ఎగ్జిబిషన్ కి రెండవ రోజు ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శాస్త్రాభిమానులు బారులు తీరారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభను శాస్త్రీయ ఆలోచనలతో సమన్వయం చేస్తూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా రూపొందించిన మోడళ్లు ప్రదర్శించారు. ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యార్థుల ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ స్ఫూర్తితో మున్ముందు మరిన్ని ఉత్తమమైన ప్రాజెక్టులు రూపొందించాలని, పాఠశాల స్థాయి నుండి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కోరారు. జిల్లాలోని 85 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కస్తూర్బా, టెక్నికల్ పాఠశాలల నుంచి 6000 మందివిద్యార్థులు పాల్గొన్నారు. వెయ్యికి పైగా ఇతరులు వీక్షించారు. శాస్త్రం పట్ల విద్యార్థుల ఆసక్తి, ప్రయోగ పరిజ్ఞానం, సృజనాత్మకత చూసి సందర్శకులు ముచ్చటపడ్డారు. అటవీశాఖ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్



కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ఆలోచనలతో విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. విద్యార్థుల్లో టీమ్ వర్క్, పరిశోధనా దృక్పథం, ప్రదర్శన నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మనకు తెలిసిన పాఠశాల జ్ఞానం పుస్తకాల వరకే కాకుండా ప్రయోగాల రూపంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే అవకాశం ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ మనకు ఇచ్చింది అన్నారు. “ఈ తరం పిల్లల్లో శాస్త్రీయ చైతన్యం పెరగడం ఎంతో ఆనందం. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు తయారుకావడానికి ఇది గొప్ప పునాది” అని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అనే అంశంపై ఈరోజు సెమినార్ కార్యక్రమము నిర్వహించబడిందని, రేపు ముగింపు కార్యక్రమం ఉందని, వివిధ పాఠశాలలు విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు పెద్ద ఎత్తున తీసుకుని రావాలని డిఇఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.

## శివునిపల్లి సబ్ స్టేషన్ ను సందర్శించిన డిఈ సారయ్య



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 28 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివుని పల్లి సబ్ స్టేషన్ ను, కలెక్షన్ సెంటర్ ను ఎన్పీడీసీఎల్ డి ఈ ఆపరేషన్స్ స్టేషన్ ఘన్పూర్ బి సారయ్య శుక్రవారం రోజున మొదటిసారి సందర్శించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ విద్యుత్ కేంద్రాల్లో, ఉప కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరా పనితీరును ఎప్పటికప్పుడు గమని స్తూ ఉండాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ అధికారు లు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయంఏర్పడినా సంబంధి త అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. వినియోగదారులు బకాయిలులేకుండా విద్యుత్ బిల్లు లు సక్రమంగా చెల్లించాలని, భద్రతా సూత్రాలను పాటి స్తూ ప్రమాదాలను నివారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివకుమార్, లైన్మెన్ గబ్బెట సుధాకర్, ఏ ఎల్ ఎంలు వెంకటేష్, కుంభం రాములు, కట్టర్ గుర్రం (డాన్) సురేష్, అజయ్, కాంట్రాక్టర్ చల్ల రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణలు చెప్పాలి



**శాయంపేట, నవంబర్ 28 ( జనం సాక్షి) :** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే భే షరతుగా నల్గొండ డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ శాయంపేట మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగర సాంబయ్య మాట్లాడుతూ..నాటి నుండి నేటి వరకు అగ్రకుల అహంకారంతో బీసీ పద్మశాలీలను అణగాతొక్కుతున్నారని, తాతలు ,ముత్తాతలు చేసిన సేవను గుర్తించి డిసిసి అధ్యక్ష పదవి కైలాస్ ను వరించిందని,పదవి కేటాయింపులో భాగంగా జిల్లా మంత్రి అయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడానికి కైలాస్ తన అనుచరులతోమంత్రి చాంబర్ వెల్లగా , బయటనే ఉంచి ఎవడు రా నీకు డిసిసి అధ్యక్ష పదవి ఇచ్చినారని, ఆ పదవి నుండి నిన్ను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి కి లేఖ రాస్తానని, నిన్ను కలిసేది లేదు, వెళ్ళిపో అంటూ ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడిన అగ్రకుల అహంకారి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్యను రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి లు అందరూ ముక్తకంఠంతో ఖండిస్తూ కైలాస్ కు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వనం దేవరాజు,చిందం రవి, దిడ్డి ప్రభాకర్, బూర లక్ష్మీనారాయణ, రంగు ఐలుమల్లు, భాసని విద్యాసాగర్, వలుపదాసు చంద్రమౌళి, తుమ్మ ప్రభాకర్,గొట్టిముక్కుల రమేష్,దిండిగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్స్ బాస్కెట్బాల్ పోటీలకు విద్యార్థిని శైలజ ఎంపిక



**మహబూబాబాద్, నవంబర్ 28(జనం సాక్షి):** ఈనెల 29,30 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరగనున్న రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుగు సీనియర్స్ పోటీలకు రాజోలు ఉన్నత పాఠశాల విద్యార్థిని తేజావత్ శైలజ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రాఘవేందర్ ,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి .కాశీనాథ్ తెలిపారు .ఈనెల 24న మహబూబాబాద్ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో శైలజ ఎంపికైనందుకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం దామోదర్ ,మోహన్, బీకు చౌహాన్, సురేష్ ,రవికుమార్, రాజేశ్వరి, కిషన్ ,వసంత, భవాని, సతీష్ కుమార్, కిరణ్ కుమార్, నరేష్ ,ఓం ప్రకాష్, ప్రభాకర్, శ్రీదేవి లు అభినందనలు తెలిపారు.